యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్! ఏడు రాజ్యాల కూటమి.
పేరుకే ఎడారి. వర్షం లేని లోటును కనక వర్షం తీరుస్తున్నది అక్కడ.
ఇసుకతిన్నెల రంగును మరిపించే బంగారం మురిపిస్తున్నది. లోకం అంతా తల తిప్పకొని చూసేలా,
అక్కడ స్థిరపడితే చాలు అని వలసజీవులు అనుకునేలా సంపదను సృష్టిస్తున్నది.
అరబ్ ఎమిరేట్స్‌లో వాతావరణం చాలా పొడిగా ఉంటుంది. అయితే వెర్రెక్కించే ఎండ, లేదా వణికించే చలి.
ఈ రెండిటి మధ్యా వర్షపు జాడ కష్టమే! అక్కడి పర్వతప్రాంతాలలో కాస్త వర్షపాతం నమోదవుతుందేమో కానీ,
ఇతర తీర ప్రాంతాల్లో 100 మిల్లీమీటర్లకు
అటూ ఇటూగానే ఉంటుంది.



కవర్ స్టోరీ

# ప్రకృతి మెచ్చని.. కృత్రిమ వర్షం

తెలంగాణ సగటు వర్షపాతం 906 మిల్లీమీటర్లతో పోలిస్తే.. ఇదెంత తక్కువో అర్థమవుతుంది.
సాగు, తాగునీటి వనరులు అంతంత మాత్రమే. వందల అడుగుల కిందకి అడుగంటిన భూగర్భ జలాలు, సముద్రపు నీటిలోని ఉప్పదనాన్ని తొలగించిన నీరు మాత్రమే ఆధారం. అందుకే కృత్రిమ వర్షాలను కురిపించే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతుంటాయి. అందుకోసం ప్రత్యేకమైన శాఖ కూడా ఉంది. కానీ మొన్న కురిసిన భారీ వర్షాలతో... అక్కడి వాతావరణం గురించి, కృత్రిమ వర్షాల యత్నాల గురించి కొత్త వాదనలు, చర్చలు మొదలయ్యాయి!

... కె.ఎల్. సూర్య